06ATP27_06ATP27.qxd 01-06-2025 PM 10:30 Page 1



# వృద్ధులు, దివ్యాంగుల ఇంటివద్దకు వెళ్లి రేషన్ సరుకుల పంపిణీ

-ప్రారంభించిన పట్టణంలోని 7వ ఎఫ్‌పీ షాపు డీలర్

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త



నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందిస్తున్న దృశ్యాలు



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్‌కార్డు లబ్ధిదారులైన వృద్ధులు, దివ్యాంగుల ఇంటి వద్దకే రేషన్ పంపిణీ ప్రారంభమైంది. పట్టణంలోని 11వ వార్డులోని 7వ నంబర్ ఎఫ్‌పీ షాపు డీలర్ ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తన ఎఫ్‌పీ షాపు పరిధిలోగల వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెలా వారి ఇంటివద్దకే వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, టీడీపీ బూత్ కన్వీనర్లు బెస్త రమేష్, నిమ్మల ప్రసాద్, బోయ జగన్నాథ్, శంకర సుదర్శన్, డొనపర్తి ప్రతాప్, నాయకులు దేవి హరి, చాకలి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఆమిద్యాల రాజేష్

-ఉత్తర్వులు వెలువరించిన పార్టీ కేంద్ర కార్యాలయం

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త



వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి బి.రాజేష్

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన బి.రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు వెలువరించింది. ఈ సందర్భంగా బి.రాజేష్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై. ప్రణయ్‌రెడ్డికు బి.రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు తహశీల్దార్ కార్యాలయం ముందు కౌలు రైతుల ధర్నా

-కౌలు రైతులందరూ తరలిరావాలని కౌలు రైతు సంఘం పిలుపు

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త

కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం 2వ తేదీన సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కౌలు రైతులందరూ తరలిరావాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి, బాలరంగయ్య, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్, వెంకటేశులు పిలుపునిచ్చారు. ఆదివారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ మేరకు నిర్వహిస్తున్న ధర్నా ద్వారా కౌలు రైతులందరికీ సీసీఆర్సీ కార్డులు మంజూరు చేయాలని, సీసీఆర్సీ కార్డులున్న కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ కింద 20వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించాలని, కౌలు రైతులు సాగుచేసిన పంటలను వారి పేరు మీదనే ఈ-క్రాప్ నమోదు చేసి ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం ముందు ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న, రామ్మూర్తి, నారాయణస్వామి, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇక షాపుల్లోనే నిత్యావసర సరుకులు

– జడ్పిటిసి ఉమేష్

అగళి, జూన్ 1 ప్రభాతవార్త



షాపుల వద్దే నిత్యావసరాలు అందజేస్తున్న జడ్పిటిసి తదితరులు



కోడిపల్లి పంచాయితీలో రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం దినసరి కూలీలకు, ఇతర పనులు చేసుకునే కూలీలకు రోజులు వృథాకాకుండా వారికి ఏదో సంపాదించుకోవడానికి వీలు ఉండే విధంగా నిత్యావసరాలను సైతం రేషన్‌షాపుల వద్దే అందించడానికి చర్యలు తీసుకోందని జడ్పిటిసి ఉమేష్, రేణుకా కామరాజు, డాబా రంగ, సక్రప్ప అన్నారు. మండల కేంద్రమైన అగళి మండలంతోపాటు అన్ని షాపుల్లోనూ నిత్యావసరాలను షాపుల వద్దే అందించడానికి పూజలు చేసి తోరణాలు కట్టి ప్రారంభించారు. ఎండి వాహనాల ద్వారా రేషన్ అందిస్తే ఒక్కరోజు రెండురోజులు మాత్రమే ఆ నెల తీసుకోకపోతే రేషన్ గోవింద, ఇప్పులా కాదు కూలీలు, రైతులు, ఇతరాత్ర పనులు చేసుకునేవారు పనులను చేసుకుంటూ రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ తీసుకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. 1వ తేది నుంచి 15వ తేదిలోపు రేషన్ సరుకులను తీసుకునే విధంగా ప్రభుత్వం కార్డు దారులకు వెసులుబాటు కల్పించింది. అదే విధంగా గత వైసిపి ప్రభుత్వంలో ఒక నెల పెన్షన్ తీసుకోకపోతే పెన్షన్ దారులకు ఆ పెన్షన్ వచ్చేది కాదు. కూటమి ప్రభుత్వం అలా కాదు, ఒక నెల కాదు, రెండు నెలుల కాదు మూడు నెలలు తీసుకోకున్నా ఒకేసారి మూడు నెలల పెన్షన్ తీసుకునే విధంగా అవకాశం కల్పించింది. ప్రజలకు సేవ చేయడానికే ఈ ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచు రవికుమార్, డీలర్లు బసవరాజు, రాజన్న, శశి, సిగనాగమప్ప, పవన్, భూతరాజు, జయరామ్, రమేష్, తదితరులు ఉన్నారు. కోడిపల్లి రేషన్‌షాపు వద్ద రేషన్ పంపిణీని సర్పంచు నరసింహమూర్తి, యోగేష్, రాజ్‌గోపాల్,రఘు, సర్పంచు లింగరాజు, నాగభూషణ, సిద్దగంగప్ప, కృష్ణప్ప, రాజు, సురేష్, హనుమప్ప, అంజినప్ప, రంగనాథ్, జయరామప్ప, తదితరులు కలిసి పంపిణీ చేశారు.

# జిల్లా డీఈఓ ఆఫీస్ నుంచి 12 మంది అధికారులు బదిలి

## నూతన అసిస్టెంట్ డైరెక్టర్ వైవి మోహన్

కొత్తచెరువు జూన్ 01 ప్రభాతవార్త.

సత్య సాయి జిల్లా కొత్తచెరువు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా ఆవిర్భావం నుంచి ఇక్కడే పని చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఏడి సీనియర్ అసిస్టెంట్లు 06 మంది, జూనియర్ అసిస్టెంట్లు 04, ఆఫీస్ సబార్డినేట్ 01, అనంత పురం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి సమగ్ర శిక్ష కార్యాలయానికి బదిలీ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప తెలిపారు డీఈఓ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న సివి రామకృష్ణ అన్నమయ్య జిల్లాకు బదిలీ కాగా, కాకినాడ జిల్లా నుంచి శ్రీ సత్య సాయి జిల్లాకు వై వినయ్ మోహన్ ను అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి 2) గా విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఉత్తర్వుల మేరకు నియమించినట్లు డీఈఓ తెలపారు కొత్తచెరువు డీఈవో కార్యాలయం నుంచి అనంతపురం జిల్లాకి బదిలీఅయిన అధికారులవివరాలు. యు సూర్యనారాయణ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ సమగ్ర శిక్ష అనంతపురం, ఎం సురేష్ నాయక్ సీనియర్ అసిస్టెంట్ సమగ్ర శిక్ష అనంతపురం, బి శ్యాంకుమార్ సీనియర్ అసిస్టెంట్, ఏం శివ శంకర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్, ఎం చక్రధర్ సీనియర్ అసిస్టెంట్, కే.శివకుమార్ సీనియర్ అసిస్టెంట్, ఏ.నాగరాజు జూనియర్ అసిస్టెంట్‌లు విద్యాశాఖ అధికారి కార్యాలయం అనంతపురం, ఏ. మల్లేశ్వరి జూనియర్ అసిస్టెంట్ గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ న్యూ టౌన్ అనంతపురం, పిమంగమ్మ జూనియర్ అసిస్టెంట్ కెఎస్‌ఆర్ గవర్నమెంట్ హైస్కూల్ అనంతపురం, కేశివారెడ్డి ఆఫీస్ సబార్డినేట్ గవర్నమెంట్ హైస్కూల్ న్యూటౌన్ అనంతపురం సాధారణ బదిలీల్లో భాగంగా వీరిని అనంతపురం విద్యాశాఖ కార్యాలయానికి బదిలి చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అలాగే అనంతపురంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి బదిలీ కావడం జరిగిందని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు.

# ఖరీఫ్ సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల పరిశీలన

అమరాపురం జూన్ 1ప్రభాతవార్త



వేరుశనగ కాయలు పరిశీలించిన దృశ్యం

అమరాపురం మండలంలోని రైతులకు సబ్సిడీ క్రింద పంపిణీ చేయుడానికి వేరుశనగ విత్తన కాయలు ఆదివారం లారీ ద్వారా ఒక లోడ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సేవ కేంద్రంలో నిల్వ ఉంచిన సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను వ్యవసాయ అధికారి మంజునాథ్ సమక్షంలో పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు,సర్పంచ్ గోవిందప్ప,మాజీ ఎంపీటీసీ రవి ప్రకాష్, టిడిపి నాయకుడు యంజారప్ప, మాజీ సర్పంచ్ శకునప్ప,ఈర లింగప్ప లు పరిశీలించారు. రైతులు వేరుశనగను ముందస్తు సాగు చేసుకోవడానికి విత్తనాలు బాగున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి అమర్నాథ్ రెడ్డి రైతు సేవా కేంద్రం అధికారులు మహాలక్ష్మి, రంగనాథ్ రైతులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలో బియ్యం పంపిణీ

మడకశిర జూన్ 01 ప్రభాతవార్త:



చౌక దుకాణంను ప్రారంభించిన మండల కన్వీనర్

స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మడకశిర నియోజకవర్గం ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి ల ఆదేశాల మేరకు మడకశిర మండలం మెలవాయి పంచాయతీ లోని నెంబర్ 36, 56 షాపులను మడకశిర మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, పార్టీ శాశ్వత సభ్యులు వెంకట సుబ్బారెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. గుడ్డంపల్లి లక్ష్మి నరసప్ప, బీజేపీ మండలం కన్వీనర్ రాము స్వామి, నాగరాజు, డీలర్‌లు, యూనిట్ ఇంచార్జి సోము, ఫీల్డ్ అసిస్టెంట్లు, శివకుమార్, బూత్‌ఇంచార్జిలు, రాజు,శివన్న లఆధ్వర్యం లో ప్రజలకు నిత్యావసర సరుకులు అందించారు. గత ప్రభుత్వం లో రోజుకో గ్రామములో వాహనం వచ్చినప్పుడే పనులు మానుకొని వారు వాహనం నిలిపిన చోటికేవెళ్లి బియ్యం తీసుకొనే పద్ధతికి ముక్తి పలకడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. 1 తేదీ నుండి 15వ తేదీ వరకు ఆదివారము కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడం జరిగినదని కన్వీనర్ లక్ష్మినారాయణ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంకాలం 4 గంటల 6 వరకు సరుకులు అందివ్వడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ముఖ్య అతిథులకు శాలువాలతో సత్కరించడం జరిగింది.

# నేటి నుంచి విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్లు

## జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు

సత్య సాయి జిల్లా వైద్యము జూన్ 1 ప్రభాతవార్త:



జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు

విత్తన వేరుశనగ కావాల్సిన రైతుల పేర్లను జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో 2/6/2025 నుంచి విత్తన రిజిస్ట్రేషన్లు చేసుకో వచ్చునని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు శ్రీ సత్య సాయి జిల్లాకు 63918 క్వింటాళ్ల విత్తన వేరుశనగను ప్రభుత్వం కేటాయించింది. రీ6, టిసిజియస్ 1694 రకం విత్తన వేరుశనగ 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2790/ కాగా,40 శాతం సబ్సిడీ పోనూ రైతు వాటాగా రూ.1674/ చెల్లించాలి.కదిరి లేపాక్షి రకం 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2460/ కాగా, సబ్సిడీ పోనూ రైతు వాటా క్రింద రూ.1476/చెల్లించాలి. అర ఎకరం వరకు (30 కేజీల వేరుశనగ బ్యాగ్ ) ఒక బ్యాగ్, అర ఎకరం నుంచి ఎకరం వరకూ 2 బ్యాగులు, ఒక ఎకరం నుంచి ఆ పైన భూమి వున్న రైతులకు 3 బ్యాగులు గరిష్టంగా పంపిణీ చేయబడునని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరారు.

# ఈనెల 16 నుంచి డైట్ ఫోర్త్ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం.

కొత్తచెరువు జూన్01 ప్రభాతవార్త.

ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన డైట్ విద్యార్థులకు జూన్ 16 నుంచి19 వ తేదీ వరకు ఫోర్త్ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించబడతాయని బుక్కపట్నం డైట్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ఒ ప్రకటనలో తెలిపారు 20232025 డైట్ రెగ్యులర్ విద్యార్థులతో పాటు ఒక్కసారి ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా (202224 202123) సెమిస్టర్ పరీక్షలు రాసుకోవచ్చు అని తెలిపారు డైట్ విద్యార్థులు ఈ విషయాన్ని గమనించగలరని తెలిపారు.

# వెన్నుపోటు దినం పోస్టర్లు విడుదల చేసిన, మండల వైకాపా నాయకులు..



వెన్నుపోటు దినం పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, జూన్, 01(ప్రభాతవార్త

చెన్నై కొత్తపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు మండల కన్వీనర్ డెవలప్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో, వెన్నుపోటు దినం పోస్టర్లు ఆదివారం విడుదల చేశారు, ఈ సందర్భంగా, అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4న వెన్నుపోటు దినం, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, చెన్నై కొత్తపల్లి మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, వైఎస్‌ఆర్సిపి మండల కన్వీనర్ డోలా రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, అన్నారు, కావున, నాలుగవ తేదీన వెన్నుపోటు దినం, కార్యక్రమం శాంతియుతంగా చేపడుతుందని, కావున మండలంలోని ప్రతి కార్యకర్త అభిమానులు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, ఎస్టిడి శ్రీనివాస్ రెడ్డి, బొగ్గు కిష్ట, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల కలయిక

బత్తలపల్లి, జూన్ 1 ప్రభాతవార్త



ఆత్మీయంగా కలిసిన పూర్వ విద్యార్థులు

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. ఆదివారం 2003 2004 సంవత్సరంలో పదవతరగతి చదివిన విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి, వారి అమూల్యమైన ఉపన్యాసాలు విని తరించారు. పూర్వ విద్యార్థులు వారి తీపి స్మృతులను గుర్తుకు చేసుకొని సంతోషంగా రోజు మొత్తాన్ని గడిపారు. ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజర్లు రావి రామ్మోహన్ నాయుడు, దస్తగిరి, నడిమింటి షెక్షవలి, గోనుగుంట్ల శ్రీనివాస చౌదరి,పామల్ల రమేష్,చిట్టి, గోసేపరమేష్, వెంకటనాయుడు,చైతన్య కుమార్ తదితరులు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. విచ్చేసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మారన్న, చెన్న కృష్ణ రెడ్డి, శ్రీనివాస ప్రసాద్, రాఘవేంద్ర, న్యాముతుల్ల ఖాన్, సాంబ శివుడు, ప్రస్తుత బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీవీబీఎస్ జిల్లా అధ్యక్షుడిగా తలారి రమేశ ఎన్నిక...!

ధర్మవరం, జూన్ 1(ప్రభాతవార్త)



ఏపీవీబీఎస్ జిల్లా అధ్యక్షుడు తలారిరమేష్‌ను సన్మానిస్తున్న వాల్మీకి సంఘ నాయకులు

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం(ఏపీవీబీఎస్) సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా తలారిరమేశ్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ధర్మవరంలో ఏపీవీబీఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామలింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవ, ఉమ్మడి అనంతజిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. జిల్లాఅధ్యక్షుడిగా తలారిరమేశ్, పట్టణఅధ్యక్షుడిగా దుర్గానగర్ బాచి, ఉపాధ్యక్షుడిగా శీలంఅక్కులప్ప, ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షుడిగా సాకే మంజునాథ్, ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులుగా సాకే సత్యానంద్, జిల్లా కార్యదర్శిగా దాసరిరామాంజినేయులను ఎన్నుకున్నారు.వీరిని వాల్మీకిసంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఏపీవీబీఎస్ బుక్కరాయసముద్రం అధ్యక్షులు ఆదినారాయణ, నగర కార్యదర్శి మసత్యాలు, చింతకాయల నరేశ్, వాల్మీకి నాయకులు బొట్టుకిష్ట, అంగజాల రాజు, నులక రామయ్య, బోయరవిచంద్ర శీలం చౌదయ్య పాల్గొన్నారు.

# రేషన్ షాపు ప్రారంభం



రేషన్ షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన నాయకులు

అమరాపురం జూన్ 1 ప్రభాతవార్త

మండలంలోని వలస గ్రామంలో ఆదివారం ప్రజలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి రేషన్ షాపును సి ఎస్ డి టి నవీన్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ లు ప్రారంభించారు.ప్రజలకు సక్రమంగా సరుకులు అందించి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చన్నప్ప,వలస డీలర్ రాధాకృష్ణ, నిరంజన్, నాగరాజు, కుమార్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్ల సంఘం మండల ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రామగిరి, జూన్ 1 ప్రభాతవార్త



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



కురుబ ఈశ్వరయ్య (ఫైల్‌ఫోటో)

మండలంలోని పెనుబోలు సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కనగానపల్లి మండలం పరవతదేవరపల్లికి చెందిన కురుబ ఈశ్వరయ్య (56) చెన్నేకొత్తపల్లి నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా పెనుబోలు సమీపంలోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి సమీపంలోని డివైడర్‌కు ఢీకొని తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఈశ్వరమ్మ, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. రామగిరి ఏఎస్ఐ ప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


# సమాచారం ఇవ్వకుండా కాలువలపై ఆక్రమణలు తొలగిస్తే ఎలా...?

పరిటాలశ్రీరామ్ కు వినతిపత్రం అందజేసిన టీడీపీ నాయకులు...!

ధర్మవరం, జూన్ 1 (ప్రభాతవార్త)



జోగోనికుంటలో ఇళ్లముందు తొలగింపును అడ్డుకుంటున్న స్థానికులు



వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

పట్టణంలో అభివృద్ధి పేరిట గత 15 రోజులుగా మున్సిపాలిటీ అధికారులు వ్యాపార సముదాయాల ఎదుట మురికి కాలువల క్లీనింగ్ పేరిట కట్టడాలను బెదిరించి తొలగిస్తున్నారని పలువురు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం కూడా పట్టణంలోని 24వ వార్డు జోగోనికుంటలో ఇళ్లముందు ఉన్న అరుగులు, మెటికలను మున్సిపల్ అధికారులు తొలగించే పనులుచేపట్టారు. అయితే ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా తొలగిస్తారంటూ స్థానికులు అడ్డుకున్నారు. ఈవిషయం తెలుసుకున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, నాయకులు మాధవరెడ్డి, బీమనేని ప్రసాద్నాయ డులు అక్కడికి చేరుకుని స్థానికులతో కలిసి జరుగుతున్న పనులను అడ్డుకుని నిలిపివేయించారు. ఈ సందర్భంగా టీడీపీనాయకులు, స్థానికులు మాట్లాడుతూ... వార్డులో అసలే 10నుంచి 15 అడుగులు మాత్రమే ఉందని, ఉన్నఫలంగా ఎక్సవేటర్ను తీసుకుని వచ్చి ఇళ్ల ముందు తొలగిస్తే ఎలా అని ప్రశ్నించారు. అసలే ఇరుకు సందులు ఇక్కడ ద్విచక్రవాహనాలు వెళ్లడానికే ఇబ్బందులు పడుతుంటారని ఇలాంటి వీధులలో ఎక్సవేటర్ను తీసుకువచ్చి ఇష్టాను సారం తొలగిస్తే నష్టపోయేది మేమని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇక్కడ కూలీలతో పనులు చేయిస్తే మాకు పెద్దగా నష్టం ఉండదన్నారు. పైగా ఉన్నఫలంగా అరుగులు, మెటికలు తొలగిస్తే అవి తిరిగి నిర్మించుకోవాలంటే రూ.50వేల దాకా ఖర్చవుతుందన్నారు.ముందుగా మాకు చెప్పితే తామే కాలువపై ఉన్న బండలను, మెటికలను తొలగించి మున్సిపాలిటి అధికారులకు సహకరిస్తామన్నారు. అంతవరకు గుంతలను అలాగే ఉంచితే చిన్నారులు, వృద్ధులు అందులో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందనివారు వాపోయారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకులు పరిటాలశ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లగా సోమవారం వ్యాపారస్థులతో కలిసి సమస్యను పరిష్కరించేలా ముందుకువెళ్లామని ఆయన తెలిపారు.

# సోలార్ విద్యుత్ ఏర్పాటుకు 5వేల ఎకరాల గుర్తింపు

అగళి, జూన్ 1 ప్రభాతవార్త

అగళి మండలంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే 5వేల ఎకరాలు గుర్తించినట్లు తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్, సర్వేయర్ మారుతి, లికిత్, జీవన్, రంగరాజు, కార్తిక్, మంజునాథ్‌లు తెలిపారు. హెచ్‌డి హళ్లి పంచాయితీ, పి.బ్యాడిగెర పంచాయితీ, ఇనగలూరు పంచాయితీ, ఆలూడి పంచాయితీల పరిధిలో ఇప్పటికే సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ఇప్పటికే 5వేల ఎకరాలను గుర్తించారు. అవి బీడుభూములు, సాగు చేయని భూములని గుర్తించారు. అది కడా రైతుల అనుమతి మేరకే , సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు భూములను గుర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విశ్రాంత జాయింట్ కలెక్టర్ 10 రోజుల క్రితం మండలతంలో పర్యటించి భూముల గుర్తింపును వేగవంతం చేశారు. ఈ బూములను సోలార్ విద్యుత్ ఏర్పాటుకు లీజుకు ఇస్తే రైతులకు సంవత్సరానికి 31వేలు అందించడంతోపాటు వారి కుటుంబాల్లో ఉద్యోగ అవకాశాలు కూడా ఇవ్వడానికి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలుస్తోంది. సోలార్ విద్యుత్ తయారు చేయడానికి అవసరమైన ఉద్యోగాలు కూడా వారు కల్పిస్తారు. మండలంలో చదువుకునే నిరుద్యోగులు వేలాదిగా ఉన్నారు. హైదరాబాద్, చెన్నై, మైసూర్, బెంగళూరు లాంటి ప్రదేశాలకు వెళ్లి ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ప్రభుత్వం తీసుకునే ఇలాంటి చర్యల వల్ల నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇదే కాకుండా ఇండస్ట్రియల్ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే మడకశిర నియోజకవర్గానికి రత్నగిరి రిజర్వాయర్‌తోపాటు గుడిబండ మండలంలో రిజర్వాయర్ మంజూరు అయింది, భూముల సేకరణ కూడా పూర్తి అయింది. ఇప్పటికే 544 హైవే రోడ్డు, పి బ్యాడిగెర వరకు పూర్తి అయింది. ఇది కర్ణాటక రాష్ట్రం శిర వద్దకు 20 కిలోమీటర్ల పూర్తి అయితే ఎన్‌హెచ్ 4 రోడ్డుకు అనుసంధానం అవుతుంది. దీంతోపాటు గ్రీన్‌ఎక్స్‌ప్రెస్‌హైవే రోడ్డు కూడా అగళి మండలం గాయత్రి కాలనీ సమీపంలో ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అవికూడా కర్ణాటక రాష్ట్రం తుమకూరు సమీపంలో ఇప్పటికే ఇండస్ట్రీయల్ ఏరియా ఉంది. అక్కడ వేలాది మంది ఉపాధి పొందుతున్నారు. కర్ణాటక రాష్ట్రం మధుగిరి, శిర మధ్యలో ఎయిర్‌పోర్టు కూడా అవడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# పింఛన్ల డబ్బులు స్వాహా చేసిన వెల్ఫేర్ అసిస్టెంట్

గుడిబండ జూన్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుణే మోరబాగిలు గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున అనే అధికారి పింఛన్ల డబ్బులను లబ్ధిదారులకు అందించకుండా స్వాహా చేశాడు. జూన్ నెలకు సంబంధించిన పింఛన్ డబ్బులు ఒక లక్ష 70 వేల రూపాయలు ను అలాగే గత మే నెలకు సంబంధించిన 44 వేల రూపాయలు సచివాలయంలోని పశు పోషణ శాఖ అసిస్టెంట్ అధికారి గా విధులు నిర్వహిస్తున్న బాలాజీ నాయక్‌కు సంబంధించిన పింఛన్ మిగిలిన డబ్బులు 16 వేల రూపాయలతో కలిపి 2లక్షల 30వేలరూపాయలు లబ్ధిదారులకు అందించకుండా దుర్వినియోగం చేశాడని వెల్ఫర్‌అసిస్టెంట్ మల్లికార్జున పై గుడిబండ పోలీస్ స్టేషన్లో పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై గుడిబండ ఎంపీడీవో కేశవరెడ్డిని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ సంబంధిత వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జునను విధుల నుండి తప్పిస్తూ అతని నుండి దుర్వినియోగమైన రెండు లక్షల 30 వేల రూపాయలను రికవరీ చేసి సంబంధిత పింఛన్ లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు.

# నేటి నుండి సబ్సిడీ విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్లు

## జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు

పుట్టపర్తి, జూన్ 1, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా నేటి నుండి సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ కొరకు రిజిస్ట్రేషన్ లను రైతు సేవ కేంద్రాల్లో నమోదు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు శ్రీ సత్య సాయి జిల్లాకు 63918 క్వింటాళ్ల విత్తన వేరుశనగను ప్రభుత్వం కేటాయించిందని, రీ6, టిసిజియస్ 1694 రకం విత్తన వేరుశనగ 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2790/ కాగా,40 శాతం సబ్సిడీ పోనూ రైతు వాటాగా రూ.1674/ చెల్లించాల్సి ఉంటుందన్నారు. కదిరి లేపాక్షి రకం 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2460/ కాగా, సబ్సిడీ పోనూ రైతు వాటా క్రింద రూ.1476/ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అర ఎకరం వరకు (30 కేజీల వేరుశనగ బ్యాగ్ ) ఒక బ్యాగ్, అర ఎకరం నుంచి ఎకరం వరకూ 2 బ్యాగులు, ఒక ఎకరం నుంచి ఆ పైన భూమి వున్న రైతులకు 3 బ్యాగులు గరిష్టంగా పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

09ATP27_09ATP27.qxd 01-06-2025 PM 10:31 Page 1



# ఉత్సాహంగా నిత్యావసర సరుకులు పంపిణీ




నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్, ఆదులూరులో నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న మండల బూత్ కన్వీనర్ పి మోహన్ రెడ్డి

డి. హిరేహాళ్, జూన్ 1, (ప్రభాతవార్త )

ఉత్సాహంగా ఆనందంగా చౌక ధాన్యం దుకాణాల్లో తెదేపా శ్రేణులు నిత్యావసర సరుకులను ఉద్యమంలో పంపిణీ చేశారు. డి.హీరేహాళ్ మండలంలోని16పంచాయతీల్లో మండల స్థాయి, గ్రామస్థాయి తెదేపా నాయకులు లబ్ధిదారులకు చౌక ధాన్యం దుకాణాల్లో ప్రభుత్వ సబ్సిడీ సరుకులను పంపిణీ చేయడం జరిగింది. మండల పరిధిలోని డి.హిరేహాళ్‌లో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ నాగళ్ళి రాజు, కాదలూరు గ్రామంలో తహసీల్దార్ తహసిల్దార్ ముని వేలు ఆధ్వర్యంలో తెదేపా మండల బూత్ కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి లు చౌకధాన్య దుకాణంను ప్రారంభించి లబ్ధిదారులకు నిత్యాసర వస్తువులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని సోమలాపురం లో ఎంపీటీసీ బండి మల్లికార్జున, తెదేపా నాయకులు, మురిడిలో ఎంపీటీసీ గంగాధర, తెదేపా నాయకులతో కలిసి చౌక ధాన్యం దుకాణాలు ప్రారంభించి నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని నాగలాపురం, చర్లపల్లి, కళ్యం, గుడిసెలపల్లి, ఓబులాపురం, మడేనహళ్లి తదితర గ్రామాల్లో నిత్యావసర సరుకుల పంపిణీ, చౌక ధాన్యం దుకాణాల ప్రారంభంలో ఆర్భాటంగా నిర్వహించారు. కాతులూరు గ్రామంలో తహసిల్దార్ ముని వేలు మాట్లాడుతూ చౌక ధాన్యం దుకాణం డీలర్లు ఎలాంటి అవకతవకులకు పాల్పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన వేళల్లో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ ప్రజలకు ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు తీసుకొని పోవుటకు వెసులుబాటు కల్పించిందని ఈ విషయాలను చౌక ధాన్యం దుకాణం డీలర్లు దృష్టిలో ఉంచుకొని మసులుకోవాలని తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఎద్దుల రఘునాథ్, వరదరాజులు, జైపాల్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి అవకతవకలకు తావులేదు

## జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

శ్రీ సత్య సాయి జిల్లా, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవ లకు తావివ్వకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. ఆదివారం ఉదయం పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి గ్రామంలో అర్హులై రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు డీలర్ షాపు నుంచి సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నేటి నుంచి అమలు అవుతున్న ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు రేషన్ పంపిణీ కొరకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లు కూడా పారదర్శకంగా కార్డుదారులకు సేవలు అందించాలని సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయాలని అలాగే పోస్టర్లు, ధరలు ,స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తప్పనిసరిగా ప్రతి దుకాణదారుడు విధిగా తమకు కేటాయించిన ఈ పోస్టు బరువు యంత్రం పనితీరును పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ పిఎఫ్ షాపు డీలర్లను సూచించారు. ముఖ్యంగా 65 ఏళ్లు పైబడిన వారికి దివ్యాంగులకు, ఇంటివద్దే రేషన్ అందించాలని ఆదేశించారు. ప్రతి నెల ఒకటి నుంచి 15 వరకు ఆదివారాల్లో కూడా సరుకులు పంపిణీ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్లు ఆవిష్కరణ

-పార్టీ శ్రేణులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే




పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

గుంతకల్లు, జూన్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఈ నెల 4న తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి వెన్నుపోటు దినంకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనకు ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేకపోయారన్నారు. ఎన్నికల్లో ఆర్భాటంగా హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల ఊసే లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియచెప్పాలనే జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, కౌన్సిలర్లు లింగన్న, సుమో బాషా, వార్డు ఇన్‌చార్జులు ఎల్లప్ప, శేఖర్, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, మండల అధ్యక్షులు రాము, యువజన విభాగం నాయకులు అబ్దుల్‌బాసిద్, నాయకులు యుగంధర్‌రెడ్డి, తిక్కస్వామి, పాల్గొన్నారు.

# బియ్యం రవాణా వాహనాలు రద్దు అభినందనీయం

-సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డీలర్ రమేష్



పాలాభిషేకం చేస్తున్న డీలర్ రమేష్ బృందం

గోరంట్ల, జూన్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వం చౌక ధాన్యపు డిపోల ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న నిత్యావసర సరుకుల రవాణాకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ వాహనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించ డం అభినందనీయమని గోరంట్ల పట్టణంలోని స్టోర్ డీలర్ రమేష్ ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని రమేష్ స్టోర్ వద్ద సిఎం చంద్రబాబు చిత్రపటం ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాయకుంట్ల నవీన్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసమూర్తి

గుడిబండ జూన్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లురొప్పం గ్రామంలో రేషన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఇంటింటికి రేషన్ పంపిణీ పేరుతో వాహనాలు ఏర్పాటుచేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దానిని సరి చేస్తూ రేషన్ షాపుల వద్దే ప్రజలకు నిత్యవసర సరుకులను అందించేందుకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొందని అన్నారు. రేషన్ షాపులలో 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు ఎప్పుడైనా నిత్యవసర సరుకులు తీసుకువెళ్లడానికి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప,క్లస్టర్ ఇంచార్జ్ భీమరాజు మాజీ సర్పంచ్ నారాయణప్ప,మాజీ ఎంపీటీసీ నజీర్, తెదేపా నాయకులు బాదీపల్లెప్ప, జైపాల్,రియాజ్, రమేష్,నర్సేగౌడు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

## ముఖ్యఅతిథిగా సత్యసాయి జిల్లా జడ్జి శైలజ

## గోల్డెన్ బెల్స్ పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనల వెల్లువ



పదవ తరగతిలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు జ్ఞాపకాలు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జూన్ 1 ప్రభాతవార్త :

పట్టణంలోని గోల్డెన్ బెల్స్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో టాఫర్లుగా నిలిచిన నలుగురు విద్యార్థులతో పాటు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగరవేసిన ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా గోల్డెన్ బెల్స్ పాఠశాల సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జీన్స్ జేవియర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా జడ్జ్ శైలజ, సీనియర్ అడ్వకేట్ కరణం తిప్పే స్వామి, గోల్డెన్ బెల్స్ పాఠశాలల ప్రతినిధి ఫాదర్ పీటర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జడ్జి శైలజ ప్రసంగిస్తూ జీవితంలో లక్ష్యాలను సాధించి మెరుగైన జీవితాన్ని అందుకోవాలంటే విద్య ద్వారానే సాధ్యమని, పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తే విద్యార్థి జీవితం తొలి మలుపు తిరుగుతుందని అన్నారు. సీనియర్ అడ్వకేట్ తిప్పేస్వామి మాట్లాడుతూ గోల్డెన్ బెల్స్ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక ఉత్తమ ఫలితాలను సాధిస్తూ కళ్యాణ్ దుర్గం ప్రాంతంలో మంచి విద్యాసంస్థగా పేరు తెచ్చుకుందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితం పట్ల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని పిల్లల చదువు పట్ల ఎన్ని కష్టాలు ఎదురైనా మంచి భవిష్యత్తు ఇవ్వాలని తాపత్రయపడుతుంటారని, అలాంటి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేందుకు విద్యార్థులు కూడా తమవంతుగా కృషి చేసిన నాడే మంచి భవిష్యత్తును అందుకోగలుగుతారని అన్నారు.అనంతరం టాపర్లుగా నిలిచిన ఉత్తమ విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో రూ.15వేల ప్రోత్సాహక ప్రతిభ పురస్కారంతోపాటు జ్ఞాపికలను అందజేశారు. 500 ఒక పైగా మార్పులు సాధించిన విద్యార్థులకు లగుదు ప్రోత్సాహ బహుమతులు తోపాటు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జీన్స్ జేవియర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో తమ పాఠశాల అధ్యాపక బృందం విశేషంగా కృషి చేసిందని తల్లిదండ్రులు కూడా ఎంతో ప్రోత్సాహాన్ని అందించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ విడుదలను విజయవంతం చేయండి

## వైకాపా మండల కన్వీనర్ యంజారేగౌడ్

గుడిబండ జూన్ 1 ప్రభాతవార్త



వైకాపా మండల కన్వీనర్ యంజారేగౌడ్

మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నేడు సోమవారం ఏర్పాటు చేసిన వెన్నుపోటు దినం పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకాపా మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్ వైకాపా కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన వెన్నుపోటు దినం పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నేడు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి మడకశిర వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరవుతారని కావున మండలంలోని వైకాపా కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సీనియర్ జర్నలిస్టుకు గోల్డెన్ బెల్స్ యాజమాన్యం ఘన సన్మానం



సీనియర్ జర్నలిస్టులు సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జూన్ 1 ప్రభాతవార్త :

జర్నలిస్టుగా సమాజానికి విలువైన సేవలు అందించి ప్రజల మన్ననలను అందుకోవడం తోపాటు సామాజిక సేవ కార్యక్రమాలతో ప్రజాసేవకు కూడా అంకితమైన సేవలు అందించిన జిల్లా జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్‌ను గోల్డెన్ బెల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జీన్స్ జేవియర్ శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఈ సంఘటన జరిగిన తనదైన శైలిలో ప్రజా చైతన్యం తీసుకువచ్చేందుకు జర్నలిస్టుగా కృషి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా జడ్జి శైలజ సీనియర్ న్యాయవాది కరణం తిప్పేస్వామి అధ్యాపక బృందం పాల్గొన్నారు

# చౌక దుకాణాన్ని ప్రారంభించిన తహశీల్దార్





రేషన్ బియ్యాన్ని అందచేస్తున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

చౌకదుకాణాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

లేపాక్షి, జూన్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో 14వ ఎఫ్‌పి షాప్‌లో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ సౌజనలక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ జయప్పలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు సమయపాలన పాటించాలని ఉదయం, సాయంత్రం నిర్దేశించిన సమయంలో లబ్ధిదారులకు నిత్యావసరసరుకులు పంపిణీ చేయాలన్నారు. తూకాలు తక్కువ వున్నట్టు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతోందని మిగిలిన నిత్యావసర సరుకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఆందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్యప్రకాష్, డిష్ మంజు, గోవిందు, బయన్నపల్లి రవి, ఆదినారాయణ, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటినుంచి విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్లు.

## మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమారి.

కనగానపల్లి జూన్ 1 ప్రభాతవార్త



మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమారి

విత్తన వేరుశనగ కావాల్సిన రైతులు ఆర్ ఎస్ కె, రైతు సేవా కేంద్రాల్లో నేడు సోమవారం నుంచి విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమారి తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు మండలానికి 1620 క్వింటాళ్ల విత్తన వేరుశనగను ప్రభుత్వం కేటాయించిందని రీ6, టిసిజియస్ 1694 రకం విత్తన వేరుశనగ 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2790/ కాగా,40 శాతం సబ్సిడీ పోనూ రైతు వాటాగా రూ.1674/ చెల్లించాలి.కదిరి లేపాక్షి రకం 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2460/ కాగా, సబ్సిడీ పోనూ రైతు వాటా క్రింద రూ.1476/చెల్లించాలి. అర ఎకరం వరకు (30 కేజీల వేరుశనగ బ్యాగ్ ) ఒక బ్యాగ్, అర ఎకరం నుంచి ఎకరం వరకూ 2 బ్యాగులు, ఒక ఎకరం నుంచి ఆ పైన భూమి వున్న రైతులకు 3 బ్యాగులు గరిష్టంగా పంపిణీ చేయబడును. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించిన అధికారులు...!

## పరిటాల శ్రీరామ్ సర్వతో సమస్య పరిష్కారం...!

ధర్మవరం, జూన్ 1(ప్రభాతవార్త)



వార్డులో నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుచేసిన దృశ్యం

పట్టణంలోని 40వ వార్డులో విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యను ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ పరిష్కరించారు. వార్డులో గత వైసీపీ ప్రభుత్వం నుంచి లో ఓల్టేజ్ సమస్యను తీవ్ర ఇబ్బందులుపడుతున్నట్టు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లినట్టు ఆ వార్డు టీడీపీ ఇన్చార్జ్ అశోక్ తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, ప్రధానకార్యదర్శి పురుషోత్తంగౌట్లు ట్రాన్స్కో ఏఈ కొండారెడ్డితో మాట్లాడి ఆదివారం వార్డులో నూతనంగా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటుచేయించారు. దీంతో లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం కావడంతో ఆ వార్డు ప్రజలు పరిటాలశ్రీరామ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేద ప్రజలకు కంటి వైద్యం తో చూపుప్రసాదించడమే లక్ష్యం...!



ఉచితకంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్యులు

ధర్మవరం, జూన్ 1(ప్రభాతవార్త)

పేద ప్రజలకు కంటి చూపును ప్రసాదించడమే మా లక్ష్యమని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శీలానాగేంద్ర, కార్యదర్శి జయరాం తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణంలో యువర్స్ పౌండేషన్, జిల్లా అంధత్వనివారణ సంస్థ, బెంగుళూర్కు చెందిన నేత్రజ్యోతి కంటి ఆస్పత్రి సంయుక్తంగా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 98 మంది పాల్గొనగా వారికి వైద్యులు నవ్య కంటి పరీక్షలు నిర్వహించి 52 మందిని శస్త్రచికిత్సలకు ఎంపికచేసినట్టు యువర్సే పౌండేషన్ అధ్యక్షులుతెలిపారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ కోశాదికరి మోహన్, సభ్యులు డాక్టర్ సుబ్బారావు, స్టార్భలీల్, పోలా ప్రభాకర్, చాంద్బాషా, వైకే శ్రీనివాసులు, బండ్లపల్లిరం ఘనాథం, గర్రెరమేశాబ్బాబు, రాధాకృష్ణ, సత్రశాల మల్లికార్జున,కౌన్సిలర్ కేతాలోకేశ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పాత విధానంలో బియ్యం పంపిణీ చేస్తున్న తెలుగుదేశం నాయకులు



బెలుగుప్ప, జూన్ 1 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో ఆదివారం 3వ స్టోర్‌లో పాత విధానంలోనే తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1వ తేది నుంచి 15 రోజుల వరకు నిత్యావసర సరుకులు తీసుకోవచ్చని, ఉదయం, సాయంత్రం వేళల్లో బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని లబ్దిదారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులతో చర్చలు జరిపి పాత విధానంలో బియ్యం పంపిణీ చేయాలని సూచించినట్లు తెలిపారు. తూకాలలో తేడాలు వస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచి రాముడు, ధనుంజయ్‌రెడ్డి, అనిల్, జనసేన నాయకుడు సునీల్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ చేస్తున్న టిడిపి శ్రేణులు

# అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళిత నేత మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త పోస్ట్ కిష్టప్ప.

శెట్టురు. జూన్. 01. ప్రభాతవార్త.



ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం.

శెట్టూరు. మండలం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త పోస్ట్ కృష్ణ. గుండెకు సంబంధిత. అనారోగ్యంతో బాధపడుతూ. అనంతపురం లో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని రూ. 50వేల ఆర్థిక సాయం అందించిన స్థానికుడు బడుగు బలహీన వర్గాల నేత జీకే కృష్ణ మూర్తి గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ... చికిత్స పొందుతున్న వైసీపీ దళిత నేత తాజామాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తిమ్మరాజమ్మ భర్త పోస్టు కిష్టప్ప కు కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రాంత వాసి స్థానికుడు బడుగు బలహీన వర్గాల నేత జీకే కృష్ణ మూర్తి ఆర్థిక సాయం చేశారు. ఆదివారం బెంగళూరు లోని వైదేహి హాస్పిటల్ లో గుండె సంబదించిన సమస్యతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జీకే కృష్ణ మూర్తి ఆయన మిత్ర బృందం ఆసుపత్రి వద్దకు వెళ్లి పోస్ట్ కిష్టప్ప అల్లుడు మారుతీ తన వంతుగా రూ. 50వేల ఆర్థిక సాయం అందించారు. అవసరమైతే మరింత సాయం చేస్తానని తెలియజేశారు. పోస్ట్ కిష్ట త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అడిగిన వెంటనే సాయం చేయడం పై దళితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీకాంత్, గణేష్,నవీన్ కుమార్, ప్రవీణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

